క్లుప్తంగా

మావుళ్లమ్మ ఆలయానికి రూ.లక్ష విరాళం



దాత కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

భీమవరం ప్రకాశం చౌక్: భీమవరం మావుళ్లమ్మ అమ్మవారి నిత్యాన్నదానానికి దాత రూ.లక్ష విరాళం అందజేశారు. భీమవరం గొల్లవానితిప్పకు చెందిన రాయుడు శ్రీరామ మూర్తి ఈఓ యర్రంశెట్టి భద్రాజీకి విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ ముఖ్య అర్చకులు మద్దిరాల రమణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఫొటో, ప్రసాదాలు అందజేశారు.

అక్రమ కేసును ఉపసంహరించుకోవాలి



విలేకరులతో మాట్లాడుతున్న నేతల జ్ఞాన సుందరరాజు తదితరులు

వీరవాసరం: నవుదూరు గ్రామ ఉప సర్పంచ్ బోట్టా మునేంద్రరావుపై సర్పంచ్ నల్లమల్లి వేణుక పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్, ఎస్సీ సంఘం నాయకులు నేతల జ్ఞాన సుందర రాజు కోరారు. నవుదూరు గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పంచాయతీ బోర్డు సమావేశంలో మునీంద్ర అవమానించారంటూ సర్పంచ్ చేసిన ఫిర్యాదు వాస్తవం కాదని బోర్డు సభ్యులంతా ఏకగ్రీవంగా తెలిపారన్నారు. ఎస్సీ, బీసీ వర్గాలు సోదర భావంతో ఉన్న తరుణంలో వర్గ విభేదాలు సృష్టిస్తూ కేసులు పెట్టడం సమంజసం కాదని పేర్కొన్నారు. అక్రమ కేసులను తొలగించాలంటూ గ్రామస్తులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. సమావేశంలో మానుకొండ ప్రదీప్ కుమార్, వీరవాసరం సర్పంచ్ చికిలే మంగతాయారు, గడ్డం భాస్కరరావు, బొంతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారక్షణ భేరిలో పాల్గొనాలని పిలుపు

ఉండి: సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణ భేరి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జేఎన్వీ గోపాలన్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉండి మండలం పాందువ్వలో కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుందాం

ఆకివీడు: ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుందామని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.ధనుష్ పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కడప ఉక్కు కర్మాగారం నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త బంద్ సందర్భంగా స్థానిక పాఠశాలల్ని, కాలేజీల్ని బుధవారం మూయించివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బీ.రాంబాబు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిలుపుదల చేసి, కడప ఉక్కుకర్మాగారం వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. బంద్‌లో నాయకులు మోహన్, కృష్ణ, సాయి ఫణి, వెంకటేశ్, గణేష్, భరత్, ఠాగూర్, హేమంత్ విద్యార్థి యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సబ్జెక్టు టీచర్ల కొరతకు పరిష్కారం

ఆకివీడు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరతను అధిగమించేందుకు ఎంపీపీ స్కూళ్ల నుంచి హెచ్ఎంలను ఆయా జెడ్పీ స్కూళ్లకు వారానికి మూడు రోజులు పనిచేసేలా మండల విద్యాశాఖాధికారి ఏ.రవీంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని అజ్జమూరు గరువు ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ఆర్వీ.నారాయణను చినకాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు బోధించేందుకు నియమించారు. స్థానిక ఉర్దూ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు(ఎస్‌జీటీ) అబ్దుల్ ముజీబ్ షేక్‌ను స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ బోధించేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయా పాఠశాలల్లో వారు బాధ్యతలు స్వీకరించారు.

బీజేపీ కమిటీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం

ఆకివీడు: మండల, పట్టణ బీజేపీ కమిటీ అధ్యక్షులుగా కట్రెడ్డి ఏడుకొండలు, శింగులూరి చిట్టిబాబు ప్రమాణస్వీకారం చేశారు. స్థానిక ఫెర్టిలైజర్స్ భవనంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, శ్రీనివాస వర్మ, పాకా సత్యనారాయణ, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు అల్లూరి సాయి దుర్గరాజు, జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, జిల్లా కార్యదర్శి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో తలుపు తట్టి వైద్య సేవలు

- ఉండి నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం
- వైద్య సేవలు పొందిన వారి సంఖ్య: 55,790
- పరీక్షల అనంతరం మందులు పొందిన వారు: 54,645
- వైద్యం పొందిన బాలబాలికలు: 3,955



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో రోగులకు మందుల పంపిణీ (ఫైల్)



జగనన్న ఆరోగ్య సురక్షలో ఈసీజీ పరీక్షలు (ఫైల్)

ఆకివీడు: పల్లెల్లో, పట్టణాల్లో జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా గడపగడపకూ వెళ్లి తలుపు తట్టి కుటుంబాల ఆరోగ్య సమాచారాన్ని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయాల్లో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ నిపుణులైన వైద్యులతో వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా మందులు అందించారు. ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యనిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామాల్లో విలేజ్ క్లినిక్‌లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ వెళ్లి వైద్యం అందజేసేలా చర్యలు తీసుకున్నారు.వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 104 ద్వారా వైద్యం ప్రజలకు మరింత చేరువైంది. ప్రమాదంలో చిక్కున్న వారిని రక్షించేందుకు 108 వాహనాలు పరుగులు పెడుతున్నాయి. ఆరోగ్య శ్రీ ద్వారా 3 వేలకు పైగా రోగాలకు కార్పొరేట్ వైద్యం అందజేస్తున్నారు.

2,400 మందికి కళ్లజోళ్లు అందజేత

నియోజకవర్గంలోని 75 సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాల్లో మొత్తం 55,790 మంది వైద్యం పొందారు. బీపీ, సుగర్, గుండె జబ్బులు తదితర వాటికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మోకాళ్ల నొప్పులు, చర్మవ్యాధులు, కంటి జబ్బులు, దగ్గు, తలనొప్పి, ఇతరత్రా జబ్బులకు పరీక్షలు చేయించుకుని సుమారు 54,645 మంది ఉచితంగా మందులు పొందారు. ఈ శిబిరాల్లో చిన్న పిల్లలకు కంటి పరీక్షలు, రక్తహీనతం తదితర పరీక్షలు 3,955 మందికి నిర్వహించారు. క్యాంపుల్లో 5,076 మందికి కంటి పరీక్షలు చేసి 2,400 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశారు.

నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్ష వివరాలు

మండలం	సచివాలయాలు	ఓపీ	పిల్లలు	మందులు	కంటి పరీక్షలు
ఆకివీడు	11	8,879	1,388	8,660	1125
ఆకివీడు టౌన్	5	2,736	422	2,736	170
కాళ్ల	20	15,054	775	14,870	1578
పాలకోడేరు	18	13,351	920	12,609	1953
ఉండి	21	15,770	450	15,770	250
మొత్తం	75	55,790	3,955	54,645	5,076

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం విజయవంతం



నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతమైంది. ప్రతి ఇంటికీ ఆరోగ్య సిబ్బంది వెళ్లారు. ఇంటి వద్ద లేకపోతే పొలం గట్లకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేశారు. జల్లెడ పట్టి రోగులను గుర్తించి ప్రతి ఒక్కరికీ వైద్య సేవలందించారు. వైద్యులకు, ఆరోగ్యశాఖ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు.

– పీవీఎల్.నర్సింహరాజు, డీసీసీబీ చైర్మన్

బీపీ బయటపడింది



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నాకు ఎంతగానో ఉపయోగపడింది. వైద్యులు వివిధ వైద్య పరీక్షలు చేసి బీపీ ఉందని తెలిపారు. మందులు ఉచితంగా అందించి, ఆహార నియమాలు సూచించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు.

– పి. ఆదిలక్ష్మి, గృహిణి, చినమిల్లిపాడు, ఆకివీడు మండలం

జల్లెడ పట్టాం



జగనన్న ఆరోగ్య సురక్ష లో భాగంగా ఇంటింటికీ, పొలం గట్లకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించాము. కొత్తగా బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులు 34 మందిని గుర్తించాం. ప్రతి నెలా మూడో గురువారం చినమిల్లిపాడు, మొదటి శుక్రవారం కాళింగగూడెంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలందిస్తున్నారు.

– గంటా విజయలక్ష్మి, ఏఎన్ఎం, చినమిల్లిపాడు, ఆకివీడు మండలం

ప్రజల నుంచి విశేష స్పందన



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోంది. 12 రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక వైద్యుల ద్వారా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. రోగులను గుర్తించి ఆరోగ్య శ్రీ ద్వారా కార్పొరేట్ ఆస్పత్రులకు కొంత మందిని సిఫారసు చేశారు. కంటి పరీక్షలు చేసి కళ్లజోళ్లు అందజేశారు.

– కందుల వాణి, ఎంపీడీఓ, ఆకివీడు

నేటి నుంచి 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' ప్రారంభం

ఆకివీడు: ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ఈ నెల 9 నుంచి ప్రారంభమవుతోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అమలుజేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో పెను మార్పులు తీసుకువచ్చాయని చెప్పారు. అట్టడుగు స్థాయి నుంచి ప్రతి పేదవాడూ లక్షాధికారిని చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. సీఎం అమలుజేసిన సంక్షేమ పథకాలు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్ని వివరిస్తూ ఏపీకి జగనే ఎందుకు కావాలని ప్రజల్ని అడిగేందుకు ఇంటింటికీ వెళ్లి, వారు పొందిన పథకాల్ని వివరిస్తూ జగన్‌ను ఆశీర్వదించాలని కోరుతామన్నారు. ఉదయం 8 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులతో ఇంటింట ప్రచారం, సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరణ, గ్రామ పెద్దలతో డిన్నర్, రాత్రి బస కార్యక్రమాలుంటాయన్నారు. మండలంలో 9వ తేదీన అజ్జమూరు, ఆకివీడు-1, 10న అయిభీమవరం, ఆకివీడు-4, 14న దుంపగడప, ఆకివీడు-3, 15న ఆకివీడు-5, 16న ఆకివీడు-2, 17న కోళ్ళపర్రు, 20న సిద్దాపురం, 21న చినకాపవరం, 22న గుమ్ములూరు, 23న చెరుకుమిల్లి గ్రామాల్లో జరుగుతాయని చెప్పారు.

విస్సాకోడేరులో రోడ్లు ప్రారంభం



విస్సాకోడేరులో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: ముఖ్యమంత్రి జగనన్న పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. ఇటీవల విస్సాకోడేరులో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరయిన ఏడు సీసీ రోడ్ల నిర్మాణం కోసం బుధవారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పాలన జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి జగనన్నను గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెన్మత్స శ్రీనివాసరాజు, ఉప సర్పంచ్ కందుల నాగరాజు, దుండి అశోక్ బాబు, పిన్నమరాజు పృథ్వీరాజ్, సాగిరాజు హరి వర్మ తదితరులు పాల్గొన్నారు .

ప్రజల కష్టాలు తెలుసు



కె.శ్రీనివాసులురాజు, ఆర్డీఓ

సాక్షి, భీమవరం: రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు పేదల కష్టాలు తెలుసునని వారి సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేస్తానని భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులురాజు చెప్పారు. ఇటీవల భీమవరం ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులురాజు అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం కోతులగుంటపల్లి గ్రామంలో జన్మించారు. ప్రాథమిక విద్య ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని డిగ్రీ అనంతరం ఎస్వీ యూనివర్సిటీలో ఎంసీఏ పూర్తిచేశారు. రైతు కుటుంబం కావడంతో రైతులు, పేదల కష్టాలు చిన్నప్పటి నుంచి చూసిన రాజు మంచి ఉద్యోగంతో ప్రజలకు సేవచేయాలని నిర్ణయించుకున్నారు. పట్టుదలతో చదివి గ్రూప్-1 పరీక్షల్లో రెండో ర్యాంకు సాధించడం ద్వారా ఆర్డీఓగా సెలక్ట్ అయ్యారు. మొదటి పోస్టింగ్ భీమవరం కావడం విశేషం. పేదల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైనవారికి పూర్తి స్థాయిలో అందించడానికి కృషిచేస్తానని చెప్పారు. ఈ ప్రాంతంలో సీనియర్ సిటిజన్స్ సమస్యలు తన దృష్టికి వస్తున్నాయన్నారు.

నేడు ఉణుదుర్రులో పీవీఎల్ పర్యటన

ఉండి: ఉండి మండలం ఉణుదుర్రులో గురువారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. ఉదయం 9:30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.85 లక్షలతో చేపట్టే పైపులైన్, మైక్రో ఫిల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

రహదారుల నిర్మాణానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు

పాలకోడేరు: పాలకోడేరు మండలంలోని శివారు ప్రాంతాలు, జగనన్న కాలనీల్లో రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నామని ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు(చంటి రాజు) అన్నారు. బుధవారం పాలకోడేరు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు(చంటి రాజు) అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలు కాలనీలకు నిధులు కేటాయించామన్నారు. ఈ సమావేశంలో శృంగవృక్షంలో 20 ఏళ్ల కిందట ఏర్పడిన సిద్ధయ్య కాలనీకి ఇప్పటికీ విద్యుత్తు సౌకర్యం కల్పించకపోవడంతో సుమారు 150 కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయని ఎంపీటీసీ సభ్యులు సత్యకృష్ణ, బల్లా భారతి తెలిపారు. సిద్ధయ్య కాలనీలో పూర్తిస్థాయిలో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేయకపోవడాన్ని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. జగనన్న కాలనీల్లో రహదారులు ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు అధికారులను కోరారు. పంచాయతీ పరిధిలో ఉన్న చెరువుల్లో గుర్రపుడెక్క పూడిక తొలగింపు పనులు జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టాలని పలువురు సర్పంచులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కొత్తగా వివాహమైన దంపతులు రైస్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దారు షేక్ హుస్సేన్ సూచించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి 23 వరకు మండల వ్యాప్తంగా గ్రామాల వారీగా సంక్షేమ పథకాల బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ షోడదాశి నరేష్, సర్పంచులు బొల్లా శ్రీనివాస్, జంగం సూరిబాబు, కడలి నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామగ్రి భద్రపరిచేందుకు స్థలం పరిశీలన



ఉండిలో ఏఎంసీని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ రవిప్రకాష్, జేసీ రామ్‌సుందర్ రెడ్డి

ఉండి: రాబోయే సాధారణ ఎన్నికల కోసం ఇప్పటి నుంచే సమాయత్తమవుతున్నట్లు జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి తెలిపారు. ఎన్నికల సామగ్రి భద్రపరచేందుకు తాత్కాలిక ఏర్పాట్లలో భాగంగా ఉండి వ్యవసాయ మార్కెట్ యార్డును బుధవారం జిల్లా కలెక్టర్ పీ ప్రశాంతి, ఎస్పీ యు రవిప్రకాష్, జేసీ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా ఉండి నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల సామగ్రి భద్రపరచడానికి, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు, సిబ్బందికి శిక్షణా తరగతుల నిర్వహణ కోసం అనువైన ప్రాంతాలను పరిశీలిస్తున్నామన్నారు. ఉండి ఏఎంసీ కార్యాలయం భవనం, ఖాళీ స్థలం, గొడౌన్‌కు సంబంధించిన మ్యాపులను పరిశీలించామన్నారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికలు జరిపేందుకు ఈవీఎంలు, వీవీ ప్యాట్స్, ఎన్నికల అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు సామగ్రి భద్రతపై వివిధ ప్రాంతాలు పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ కే శ్రీనివాసులురాజు, తహసీల్దార్ ఏడిద శ్రీనివాస్, డీటీ ఎస్వీఎస్ నాయుడు, మండల సర్వేయర్ రత్నవల్లి తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ సమావేశం



రిటైర్డ్ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ సమావేశంలో మాట్లాడుతున్న గణేష్

సాక్షి, భీమవరం: పెన్షనర్ల లైఫ్ సర్టిఫికెట్లను వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో మాత్రమే సమర్పించాలని జిల్లా ఖజానా అధికారి గణేష్ అన్నారు. బుధవారం డీటీవో కార్యాలయంలో జరిగిన స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎఫ్ఎంఎస్‌తో కలిగే ఇబ్బందులు, ఫ్యామిలీ పెన్షనర్స్ పుట్టిన తేదీ నమోదులో ఎదుర్కొనే సమస్యలు, ఆదాయ పన్ను మినహాయింపులో సమస్యలు వంటి వాటిని వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఆర్థిక పరమైన డీఆర్, పీఆర్సీ ఎరియర్స్ ఏకమొత్తంలో చెల్లించే విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గణేష్ తెలిపారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ సమస్యలను జిల్లా శాఖ తరపున వినతిపత్రం అందచేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ.జేమ్స్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి సాగిరాజు సత్యనారాయణరాజు, సీతారామరాజు, సూర్యనారాయణ, ప్రతాప్‌రాజు, కృష్ణయ్య, గాంధీబాబురాజు, ఏవీ నర్సయ్య, వీఎస్ అప్పారావు, ఎం.సత్యనారాయణ, ఐవీ సత్యం, సత్యనారాయణరాజు, జేవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



భీమవరంలో నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

సాక్షి, భీమవరం: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కడపలో ఉక్కు కర్మాగారం నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వివిధ విద్యార్థి సంఘాల పిలుపు మేరకు భీమవరంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను మూయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వాసు, పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి సీహెచ్ నాగరాజు మాట్లాడుతూ తామిచ్చిన బంద్ పిలుపునకు మద్దతుగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ముందుగానే సెలవు ప్రకటించగా ప్రభుత్వ విద్యా సంస్థలను మూయించివేసినట్లు చెప్పారు. ఇప్పటికైనా కేంద్రప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయకుండా కడపలో ఉక్కు కర్మాగారం నిర్మాణం పనులు తక్షణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కె.సందీప్, యు.మురళీ, టి.ప్రసాద్, బి.గణేష్, పి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ ఆపాలి

భీమవరం అర్బన్: కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నంలో ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని సీపీఎం పార్టీ మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. భీమవరం మండలంలోని వెంపలో బుధవారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, విద్యార్థి వామపక్షాల సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వద్దని బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపతి రాజేష్, ఇంజేటి నాని, మంద యేసు రాజు, కాటికి మహరాజు, చిలకపాటి ఆనంద్ పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డులో ఆక్రమణల తొలగింపుపై కసరత్తు



స్థానిక బైపాస్‌రోడ్డులో ఆక్రమణల తొలగింపుపై సమీక్షిస్తున్న అధికారులు

ఆకివీడు: స్థానిక బైపాస్ రోడ్డులో పంట కాల్వ గట్టు ఆక్రమణల తొలగింపుపై ఆ ప్రాంతాన్ని పోలీస్, మునిసిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం పరిశీలించారు. పంట కాల్వ గట్టుకు చేర్చి ఆక్రమణలుం ఉండకూడదని, రోడ్డు మార్జిన్‌పైకి రావద్దని సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. ఈ ప్రాంతంలో మద్యం, కోడి మాంసాలు అమ్మకాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు పరిశీలించినట్లు చెప్పారు. రోజూ సాయంత్రం బైపాస్ రోడ్డు వద్ద ఎక్సైజ్, పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, ఎక్సైజ్ సీఐ రామారావు, ఎస్సై ఎన్.కరుణ ప్రియ, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులకు దరఖాస్తు

ఆకివీడు: ఐసీడీఎస్ ఆకివీడు ప్రాజెక్టు పరిధిలోని పాలకోడేరు మండలంలో రెండు అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్టు అధికారిణి విజయరత్నం ఒక ప్రకటనలో తెలిపారు. కుముదవల్లి-3, విస్సాకోడేరు-4 కేంద్రాల్లో ఓసీ కేటగిరిలో అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. స్థానిక వివాహిత మహిళ మాత్రమే అర్హులని, 21–35 సంవత్సరాలల మధ్య వయస్సు, 10వ తరగతి ఉత్తీర్ణత, తక్కువ స్థాయి అంగవైకల్యంతో ఉన్న వ్యక్తులు అర్హులన్నారు. ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



సర్వసభ్య సమావేశంలో ఏపీలను సత్కరిస్తున్న నాయకులు

ఆకివీడు: మహిళల అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్ చైర్మన్ పుప్పాల పండు, మెప్మా చైర్మన్ మోరా జ్యోతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్ బీబీ చెప్పారు. స్థానిక మాదివాడ కల్యాణమందిరంలో ఆదర్శ, కోసూరి వారి వీధి, చైతన్య స్లమ్ సమాఖ్యల సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులను పటిష్ఠ పరచేందుకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేస్తున్నారని చెప్పారు. వడ్డీ లేని రుణాలతో మహిళా లబ్ధిదారులు వివిధ వ్యాపారాలు కొనసాగించి లబ్ధి పొందాలన్నారు. ఆసరా పథకం ద్వారా మహిళలకు నాలుగు విడతలుగా సొమ్ము జమచేశారని చెప్పారు. అధికంగా పొదుపు చేస్తూ సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్ డ్వాక్రా రుణ మాఫీ సొమ్మును నాలుగు విడతలుగా ఆసరా పథకం ద్వారా జమ చేశారన్నారు. గతంలో 100 అబద్ధాలు ఆడి అధికారం చేపట్టిన చంద్రబాబు డ్వాక్రా రుణమాఫీ చేయకుండా చేతులెత్తేసి, ఎన్నికల ముందు పసుపు కుంకుమ పేరుతో రూ.10 వేలు అందజేయడం దారుణమన్నారు. మహిళలపై జరుగుతున్న మోసాలు, ఆన్‌లైన్ మోసాలపై ఆకివీడు రూరల్ సీఐ సత్యనారాయణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలరులు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, వార్డు ఇన్‌చార్జి ఎండీ అలీ, మాజీ ఎంపీటీసీ అంబటి రమేష్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ జక్కీ, మాబూ తదితరులు పాల్గొన్నారు.

ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



గుత్తుల వారి పాలెంలో ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

పాలకోడేరు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో ముఖ్యమంత్రి జగనన్న అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. మోగల్లు గ్రామం శివారు గుత్తులు వారి పాలెంలో జల జీవన్ పథకం కింద మంజూరైన రూ.18 లక్షలతో ఓహెచ్ఆర్ నిర్మాణానికి ఆయన బుధవారం భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ వీటి నిర్మాణంతో గుత్తుల వారి పాలెం గ్రామానికి దాహార్తి తీరుతుందన్నారు. ఇప్పటికే మోగల్లులో ఓహెచ్ఆర్ ట్యాంక్ నిర్మాణం , పైప్ లైన్ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని త్వరలో వాటిని ప్రారంభిస్తామని ప్రజలకు రెండు పూటలా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, ఉప సర్పంచ్ పెనుమత్స సీతారామరాజు(సీతయ్య), మంతెన బాపిరాజు, ఎంపీటీసీ కాటూరి శాంతకుమారి, పంపన శ్రీను, గుత్తుల హరిప్రసాద్, పాలా సత్యనారాయణ, చక్రధర్ రావు, పంపన సత్యనారాయణ, చిల్లా రత్నరాజు, కోనాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు